పేద కుటుంబాలకు అండగా జగనన్న

● ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



మహిళకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, తదితరులు

భోగాపురం: రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అండగా ఉంటూ న్యాయం చేస్తున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రాజాపులోవ గ్రామంలో రెండవరోజైన శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించడంతో పాటు ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, కిలారి వెంకటరమణ, సుందర హరీష్, మత్స్యశాఖ డైరెక్టర్ నరసింహులు, కర్రోతు వెంకటరమణ, శ్రీనివాస రావు, పతివాడ రామకృష్ణ, రాయి ఈశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ బంగార్రాజు, ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, ఏపీఎం రమణ, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రూ. 83.25 లక్షల విలువైన పనులకు ఆమోదం

● ప్రశాంతంగా నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం



సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ బంగారు సరోజిని, తదితరులు

నెల్లిమర్ల రూరల్: పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం ప్రశాంతంగా జరిగింది. నగర పంచాయతీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని ప్రవేశపెట్టిన పలు తీర్మానాలకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నగర పంచాయతీ పరిధిలోని ఆయా వార్డుల పరిధిలో 15వ ఆర్థిక సంఘం, బీపీఎస్, ఎస్సీ, ఎస్పీ నిధులు మొత్తం 83,25,434 రూపాయిలతో అభివృద్ధి పనులకు తీర్మానం ప్రవేశ పెట్టామని చెప్పారు. వీటన్నింటికీ సభ్యులు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మెన్ సముద్రపు రామారావు, కౌన్సిలర్లు చిక్కాల సుమతి, మైపాడ ప్రసాద్, పైల భారతి, మొయిద శ్రీను, చిక్కాల సంతోష్‌కుమార్, జానా సంధ్యారాణి, పాండ్రంకి సత్యవతి, నల్లి కృష్ణవేణి, తుమ్ము భారతి, కో ఆప్షన్ సభ్యులు మాతా సంధ్య, మహమ్మద్ అల్లం, నల్లి శ్రీనివాసరావు, తుమ్ము నారాయణమూర్తి, బూర సత్యనారాయణ, పైల మురళి, బంగారు శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



మహిళలకు పెరటికోళ్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండలకన్వీనర్ ఉప్పాడ, తదితరులు

భోగాపురం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పెరటికోళ్లు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రాజాపులోవ గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి అధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది మండల మహిళా సమాఖ్య సంఘం సభ్యులకు బ్యాక్‌యార్డ్ పౌల్ట్రీ ద్వారా మంజూరైనా 550 పెరటికోళ్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కిలారి వెంకటరమణ, వైస్ ఎంపీపీ దంతులూరి రావాడబాబు, ఏరియా కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, ఏపీఎం రమణ, ఎఫ్‌పీఓ అరుణ, సీసీలు, వీఓఏలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్న సురక్ష'



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీరాములనాయుడు

విజయనగరం: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం నిర్వహించి అమలు చేయనున్నట్లు కార్పొరేషన్ కమిషనర్ ఆర్. శ్రీరాములనాయుడు తెలిపారు. జగనన్న సురక్ష పథకం అమలులో భాగంగా 1, 2 సచివాలయాలకు సంబంధించి పూల్‌బాగ్‌లోని రెండో నంబర్ సచివాలయంలోను.. 3,4 సచివాలయాలకు సంబంధించి 3వ నంబర్ సచివాలయంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం ఆయా సచివాలయాలకు కార్పొరేషన్ అధికారులు, నోడల్ అధికారులతో వెళ్లి కార్యక్రమాల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు, నోడల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే 'జగనన్న సురక్ష' లక్ష్యం

● ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ ప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మామిడి అప్పలనాయుడు

విజయనగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి, వాటిలో 99 శాతం హామీలను పారదర్శకంగా అమలు చేశారని ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్ డాక్టర్ వీఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అమలు చేస్తున్న కార్యక్రమాలకు కొనసాగింపుగా కొత్తగా జగనన్న సురక్ష కార్యక్రమం తీసుకువచ్చారని చెప్పారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని, ప్రజలకు కావాల్సిన ధ్రువపత్రాలు ఉచితంగా అందించడమే జగనన్న సురక్ష ఉద్దేశమన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వలంటీర్లు వారి పరిధిలోని ప్రతి ఇంటినీ సందర్శించి.. ప్రభుత్వ సేవలకు సంబంధించి వారి సమస్యలను తెలుసుకుంటారని వివరించారు. సమస్యలేమైనా ఉన్నా.. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోయినా గుర్తించి వారికి న్యాయం చేస్తారని చెప్పారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు, ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు కేవీఎన్ తమన్నశెట్టి, కోలగట్ల కృష్ణారావు, అల్లు చాణక్య, ముచ్చు శ్రీను, బొద్దాన అప్పారావు, ఎవర్ణ కుమారస్వామి, బాల బ్రహ్మారెడ్డి, దుబే, బోడసింగి ఈశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీను, కెల్ల త్రినాథ్, తదితరులు పాల్గొన్నారు.